# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 330  ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజీలు : 08,  బుధవారం 14-01-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బాగా చెబుతారు



ధాన్యం కొనుగోళ్లలో చరిత్ర సృష్టించాం : మంత్రి నాదెండ్ల మనోహర్

## రాష్ట్రానికి రాజధాని అవసరం లేదన్న జగన్..

# ప్యాలెస్ లు కట్టుకున్నారు



- రాష్ట్రానికి రాజధాని అవసరం లేదన్న మాజీ సీఎం వైయస్ జగన్ తనకోసం మాత్రం ప్యాలెస్ లు కట్టుకున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.
- అనంతసాగరం మండలం ఎగువపల్లి గ్రామంలో విపిఆర్ అమృతధార మినరల్ వాటర్ ప్లాంట్లను, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మిగతా 2లో

## ఎన్నికల మేనిఫెస్టో హామీలను

# ఆయన విస్మరించారు

8 త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదు

రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయి

యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి రెండేళ్లుగా లేదు

స్వామి వివేకానంద విశ్వాసానికి భిన్నంగా.. దుర్భర పరిస్థితుల్లో రాష్ట్ర యువత

మోసాల ద్వారా ఈ సర్కారు యువత లక్ష్యాలకు అడ్డుపడుతోంది

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్ జగన్ ధ్వజం

కదలండి.. మేల్కొండి.. ఇకనైనా యువత లక్ష్య సాధనకు తోడ్పడండి అని డిమాండ్

కాకినాడ జిల్లా అగ్ని ప్రమాదం ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. బాధితులు ఇబ్బంది పడకుండా వసతి, ఆహారం అందించి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని, తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు.

**సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి**

**రోశయ్య సతీమణి శివలక్ష్మి మృతిపై వైఎస్ జగన్ సంతాపం**

**బాబు పాలన యువత, రాష్ట్రాన్ని ప్రమాదంలోకి నెడుతోంది**

వైఎస్ జగన్..'మన్యంలో మారుమూలన ఉండే ఈ తండాలోని 38 పూరిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. 120 మంది గ్రామస్థులు కట్టుబట్టలతో మిగిలారు. మంటలు దావానలంలా వ్యాపించి క్షణాల్లో ఊరంతా భస్మీపటలం అవడం తీవ్ర విచారకరం. బాధితులు ఇబ్బంది పడకుండా వసతి, ఆహారం అందించి వారికి ప్రభుత్వం అండగా నిలవాలి.



యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని స్వామి వివేకానంద నమ్మారని, కానీ... రాష్ట్రంలో యువత అందుకు భిన్నంగా దుర్భర పరిస్థితులు

## బాబుకు సీమ కన్నా..

# స్వార్థ ప్రయోజనాలే ముఖ్యం



- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు సూటిగా స్పందించకపోవడం దుర్మార్గం అంటూ మండిపడ్డారు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి.
- చంద్రబాబు, మంత్రుల వ్యాఖ్యలు చూస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది నిజమే అన్నట్లుగా ఉంది వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు సూటిగా స్పందించకపోవడం దుర్మార్గం అంటూ మండిపడ్డారు మిగతా 2లో

# ఇరాన్ నాయకత్వం దిగొచ్చింది.. మాతో చర్చలు కోరుకుంటున్నది

అమెరికా బెదిరింపులకు ఇరాన్ దిగొచ్చిందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ నాయకత్వం తనను సంప్రదించిందని, తమతో చర్చలు జరపాలని కోరుకుంటున్నదని వెల్లడించారు.



దుబాయ్: అమెరికా బెదిరింపులకు ఇరాన్ దిగొచ్చిందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం తనను సంప్రదించిందని, తమతో చర్చలు జరపాలని కోరుకుంటున్నదని వెల్లడించారు. ఇరాన్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసేందుకు తన యంత్రాంగం ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. అయితే.. ఇరాన్ భద్రతాబలగాల మిగతా 2లో

# మోసపూరిత చర్యలను ఆపండి.. అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

సంక్షోభం వేళ ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.

ఇందులో భాగంగానే ఇరాన్‌తో వాణిజ్యం చేసే అన్ని దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ కీలక ప్రకటన చేశారు.



సంక్షోభం వేళ ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇరాన్‌తో వాణిజ్యం చేసే మిగతా 2లో

# భారత్‌లో హిందువులు మెజారిటీగా ఉన్నారు కాబట్టే..!

ఒవైసీ మాటల వెనుక దేశ విభజన రాజకీయాలే ఉన్నాయన్న కిషన్ రెడ్డి

ఓ హిందువు ప్రధాని కావాలని పాకిస్థాన్, బంగ్లాదేశ్ వెళ్లి డిమాండ్ చేయగలరా? అని ప్రశ్నించిన కిషన్ రెడ్డి

భారత్‌లో హిందువులు మెజారిటీగా ఉన్నారు కాబట్టే ఇక్కడ ప్రజాస్వామ్యం కొనసాగుతోందని వ్యాఖ్య

మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై సీనియర్ బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.



మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై సీనియర్ బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఒవైసీ మాటల వెనుక దేశ విభజన రాజకీయాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. అవి మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. హిజాబ్ ధరించే ముస్లిం మహిళ దేశానికి ప్రధాని కావాలన్న అసదుద్దీన్ ఒవైసీ ఆకాంక్ష వెనుక దేశ విభజన రాజకీయాలు మిగతా 2లో

## ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల

# బ్యాంకు ఖాతాల్లో జమ

మున్సిపల్ ప్రచారం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, 'ఉపాధి హామీ'నిరసనలు

ఈ నెల 16, 17, 18 తేదీల్లో తొలి విడత..ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల జీతాల్లో 10 శాతం కోత: సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

కన్నవారిని పట్టించుకోకపోతే జీతంలో కోత

త్వరలో కొత్త చట్టం తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలపై చేసే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆదేశం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్‌కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్‌పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ఖర్చుకు వెనకాడొద్దు: జవీ రేవంత్**

**త్రిముఖ వ్యూహం**

**ముఖ్యమంత్రి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారు**

**బహిరంగ సభలతో పాటు వీలున్న చోట్ల కార్నర్ మీటింగ్‌లు**



పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్‌కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.వేసవి సెలవుల అనంతరం హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్‌పై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల విషయంలో మిగతా 2లో

## రేవంత్‌రెడ్డిది అహంకారమా.. అజ్ఞానమా..?



- సినిమా థియేటర్లలో దోపిడీ: దాసోజు శ్రవణ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు
- ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలని సీఎం పోలీసులకు సూచించడంపై ఆయన మండిపడ్డారు.

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి మిగతా 2లో

## రెండేళ్లు అయినా మహాశక్తి పథకానికి అతి గతి లేదు



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా మహాశక్తి పథకానికి అతి గతి లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించారు.
- పండుగల పేరు చెప్పి కాలయాపన తప్ప మహిళా సాధికారితపై కమిట్మెంట్ లేదని అన్నారు. మిగతా 2లో

## అప్పుడు శ్రీలంక అన్నారు..

# ఇప్పుడు సింగపూర్ అవుతుందా

**'అది ఓ ఆర్టే'**

రాష్ట్రాభివృద్ధికి వైఎస్ జగన్ ప్రభుత్వం అప్పులు చేసిన నేపథ్యంలో ఏపీ మరో శ్రీలంక కాబోతోందనిట టీడీపీ నేతలు విమర్శలు చేశారు.

జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుంది అన్నారని, చంద్రబాబు అప్పులు చేస్తే సింగపూర్ అవుతుందా.? అని ఎద్దేవా చేశారు.



రాష్ట్రాభివృద్ధికి వైఎస్ జగన్ ప్రభుత్వం అప్పులు చేసిన నేపథ్యంలో ఏపీ మరో శ్రీలంక కాబోతోందనిట టీడీపీ నేతలు విమర్శలు చేశారు.ప్రస్తుతం కూటమి సైతం అప్పులు చేస్తోంది. దీంతో టీడీపీ నేతలు మిగతా 2లో

## ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి

# కొత్త ఇల్లు మంజూరు

**బాధితులకు అండగా ఉండాలని చంద్రబాబు ఆదేశం**

సంక్రాంతి వేళ కాలి బూడిదైన సార్లంకపల్లె..

కాకినాడ జిల్లా సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అన్ని విధాలుగా ఉండాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.



కాకినాడ జిల్లా సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అన్ని విధాలుగా ఉండాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మిగతా 2లో

## పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తుమ్మలల్లి రమేష్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

నిర్విరామం గా ప్రతి మంగళవారం జగ్గంపేట లో నిర్వహణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, సత్తి సోమరాజు, తుమ్మల మనోజ్,అడబాల వీరబాబు, డ్రిల్ మాస్టారు,రామకుర్తి శ్రీమన్నారాయణ, బాబురావు జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు మారుతున్న తీరని చెన్నకేశవ నగర్ కాలనీ నీటి సమస్య



**( రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి శివారు చెన్నకేశవ నగర్ లో గత 15 రోజులుగా మంచినీటి సరఫరా సరిగా లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు సోమవారం తాసిల్దార్ సిహెచ్ పద్మావతికి అర్జీ ద్వారా ఫిర్యాదు చేశారు. కాలనీ ఏర్పడి 18 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వాలు మారుతున్న గాని సమస్య తీరటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు నేటికీ మంచినీటి సమస్య తమను వెంటాడుతూ ఉందని కాలనీవాసులు వాపోయారు. వేసవికాలం వస్తే కాలనీలో ఇల్లు వదిలేసి గ్రామంలోకి వలస వెళ్లాల్సి వస్తుందని, కొందరైతే మంచినీటి ఎద్దడికి తట్టుకోలేక ఇప్పటికే ఇల్లు కూడా అమ్మేశారని వాపోయారు. ముఖ్యంగా మంచి నీటిని వదిలే ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమస్యకు మరో ముఖ్య కారణం అవుతుంది అన్నారు. వీలు సరిగ్గా తిప్పకపోవడం, సమయపాలన పాటించకపోవడం ,పైపులైను ఎక్కడన్నా డ్యామేజ్ అయితే తక్షణమే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం ప్రస్తుత మంచినీటి సరఫరా సమస్యకు ప్రధాన కారణాలుగా వారు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వేసవి ప్రారంభం కాకముందే సమస్య ఈ విధంగా ఉంటే వేసవి కాలం లో తమ పరిస్థితి ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు జలజీవన్ పథకం ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న తమకు ఆ ఫలాలు అందడం లేదన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర



**నాతవరం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి రాజాన వీర సూర్యచంద్ర హాజరై మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 7 వినతులు అందాయని సూర్యచంద్ర తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, వారి ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు జనవాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలబడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రగడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణతో పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శాసన సభ్యులు ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్స్ యూనియన్ కమిటీ నాయకులు



**దోర్నాల జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం రోజు యర్రగొండపాలెం పట్టణం లో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపిన దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ కమిటి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్, గౌరవ అధ్యక్షులు సింగ ఏసు దానము, ఉపాధ్యక్షులు చాట్ల యిర్మీయా, సెక్రటరీ మేడిపల్లి అశోక్ కుమార్, ట్రెజరరీ యలకపాటి రంజిత్ రాజు, నియోజకవర్గ యూనియన్ జనరల్ సెక్రటరీ చాట్ల గంగయ్య, సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ , ప్రేమన్న తదితర పాస్టర్లు పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి పండుగను ఐక్యతతో ఘనంగా జరుపుకోవాలి



**జి.మాడుగుల, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల:- జి.మాడుగుల మండల ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకోవాలని మండలంలోని 17 పంచాయతీల సర్పంచులు పిలుపునిచ్చారు. సంక్రాంతి పంటల పండుగగా, రైతుల శ్రమకు గుర్తింపుగా నిలిచిన మహత్తర పర్వదినమని వారు పేర్కొన్నారు. భోగి మంటలు, మకర సంక్రాంతి, కనుమ వేడుకలతో గ్రామాలన్నీ పండగ వాతావరణంతో కళకళలాడాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు పెద్దలను గౌరవించడం, చిన్నారులను ఆదరించడం మన సంప్రదాయమని తెలిపారు. అలాగే సంక్రాంతి సందర్భంగా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, శాంతి భద్రతలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని సూచించారు. రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌహార్దంతో పండుగను జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని మండల ప్రజలకు 17 పంచాయతీల సర్పంచులు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎస్ రామకృష్ణ, హనుమంతరావు, సూరిబాబు, సూపర్ సర్పంచ్ లు బాలన్న, బొంజుబాబు, మత్స్యకొండం నాయుడు, వంజరి సూపర్ సర్పంచ్, కూటమి నాయకులు బాబురావు, భీంబాబు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగాలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

నివాళులర్పించిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగ్గంపేట లైన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ విగ్రహానికి లైన్స్ క్లబ్స్ చైర్మన్ లయన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసిన లైన్స్ డిస్టిక్ చైర్మన్ కొత్త కొండబాబుఈసందర్భంగాఆయనమాట్లాడుతూ మెల్విన్ జోన్స్ లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో 14 లక్షల సభ్యులు గల ఏకైక సంస్థ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ భారతదేశంలో 487 డిస్టిక్ సంస్థ ఉన్నాయనిమెల్విన్ జోన్స్ స్ఫూర్తి తో జగ్గంపేటలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్స్ కంటి ఆసుపత్రి డాక్టర్ దయానా వేములపల్లి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో సముదాయాన్ని మరో పట్టణంగా మారుస్తాం : ప్రత్తిపాటి

భవిష్యత్ లో ప్రజలు మినీ చిలకలూరిపేటను చూస్తారు.

2026లో ప్రజలు చంద్రబాబు నాయకత్వ సుస్థిరాభివృద్ధి ఫలాల్ని అందుకుంటారు.

టిడ్కో సముదాయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.

పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, కార్యక్రమ నిర్వాహకుల్ని, మహిళల్ని పేరుపేరునా అభినందించిన ఎమ్మెల్యే.







**చిలకలూరిపేట జనవరి 13( అఖండ భూమి న్యూస్):** పట్టణానికి సమీపంలోని టిడ్కో గృహ సముదాయాన్ని మరో పట్టణంగా తీర్చిదిద్దుతామని, భవిష్యత్ లో నియోజకవర్గ ప్రజలు మరో మినీ చిలకలూరిపేటను చూస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక టిడ్కో గృహ సముదాయంలో నిర్వహించిన ప్రభుత్వ సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా ప్రత్తిపాటి హాజరయ్యారు.. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి సంబరాలు ప్రారంభించారు. హరిదాసుల కీర్తనలు ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్నారులకు భోగి పండ్లు వేసిన ప్రత్తిపాటి అనంతరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన షటిల్, లెమన్ స్పూన్, రన్నింగ్, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పండగ ఏర్పాట్లు చేసిన నిర్వాహకుల్ని అభినందించి, సభను ఉద్దేశించి మాట్లాడారు

### కక్షసాధింపులు.. బెదిరింపులు... దోపిడీలే....

2014-19లో టీడీపీ ప్రభుత్వంలో 52 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన టిడ్కో గృహ సముదాయం సకల హంగులతో అందుబాటులోకి వచ్చిందని, కూటమిప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపినందునే ఇది సాధ్యమైందని ప్రత్తిపాటి చెప్పారు. గత ఐదేళ్లలో ప్రజలు సంక్రాంతి.. ఇతర సంబరాలు, సంతోషాలకు దూరమయ్యారని, కక్షసాధింపులు..బెదిరింపులు..దోపిడీలతో నిత్యం బిక్కుబిక్కుమంటూ నరకయాతన అనుభవించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. 2025 సంవత్సరం రాష్ట్ర నాయకత్వ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేసిందని, రాష్ట్రాన్ని పెట్టుబడుల ప్రవాహంలో ముంచెత్తిందని ప్రత్తిపాటి తెలిపారు. 2026లో ప్రజలు చంద్రబాబు పాలనా సంస్కరణల్లో సరికొత్త వేగాన్ని చూస్తారని, సుస్థిర ఆర్థికాభివృద్ధితో ప్రభుత్వ సేవలు, పథకాలలో మెరుగైన పనితీరుతో ప్రజలకు మరిన్ని విస్తృత ప్రయోజనాలు అందుతాయని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. అదేవిధంగా 2027లో ప్రజారాజధాని అమరావతి నిర్మాణ ఫలాలు..పోలవరం జలాలు ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుకలుగా అందుతాయన్నారు.

### మహిళలు తప్పకుండా 'సరస్ణ ను సందర్శించాలి

స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు.. సాధారణ మహిళలు కూడా కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ప్రదర్శన సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్) ను వీక్షించాలని, వివిధ రాష్ట్రాలకు చెందిన మీలాంటి మహిళలు తయారుచేసిన ఉత్పత్తులు, వస్తు ప్రదర్శనల్ని తప్పకుండా చూడాలని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా తిలకించాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్రమంత్రి పెమ్మసాని కృషితో దిల్లీలో ఏర్పాటుకావాల్సిన జాతీయస్థాయి ప్రదర్శన మన గుంటూరుకు వచ్చిందన్నారు. దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళల సొంత ఉత్పత్తుల్ని చూడటానికి రెండు కళ్లూ సరిపోవన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ ఉపాధ్యక్షులు మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం రంపశ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భోగిరోజు గోదాకల్యాణం



**రంపచోడవరం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక నారాయణగిరి ప్రాంతంలో, ద్వారకాతిరుమల దేవస్థానం వారి దత్తత ఆలయంగా విరాజిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత రంపశ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భోగిరోజు సందర్భంగా గోదాకల్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. బుధవారం, జనవరి 14, 2026న ఉదయం 9.30 గంటలకు గోదాండాళ్ గోదాకల్యాణం భక్తిశ్రద్ధల మధ్య జరగనుంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని తనికెళ్ల శ్రీనివాస్ -- విజయలక్ష్మి దంపతులు (అమెరికా) వారి తరపున, శ్రీ గోపాలకృష్ణ -- శ్రీమతి భాను దంపతులు పద్మావతీ అమ్మవారికి, గోదాదేవికి, స్వామివారికి పట్టు వస్త్రాలు, సూత్రాలు, మిఠాయిలు, పూలు, గాజులు, కల్యాణానికి అవసరమైన సారె సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చిన సమర్పణలను ఆలయ అర్చకులు శ్రీ అద్దంకి వేంకటేశ్వరరావుకు భక్తులు అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో, మంగళవాద్యాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ, ధనుర్మాసంలో నిర్వహించే అత్యంత పవిత్రమైన గోదాకల్యాణాన్ని భక్తులు దర్శించుకోవడం ద్వారా లోక కల్యాణం చేకూరుతుందని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ పవిత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోదాదేవి, స్వామి వారి అనుగ్రహంతో భక్తులందరూ కృపకు పాత్రులవుతారని తెలిపారు. భోగిరోజు సందర్భంగా నిర్వహించే ఈ గోదాకల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరింది.

## దిరిసినపల్లిలో కుటుంబ వెలివేత ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్ స్పందన

జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ



**రంపచోడవరం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో దిరిసినపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేసిన ఘటనపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ స్పందించింది. ఈ సంఘటనపై 30 రోజుల లోపు విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. నర్సాపురం, దిరిసినపల్లి గ్రామాల పరిధిలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీల కారణంగా తమ ఇల్లు తీవ్రంగా దెబ్బతింటోందని, విచ్చలవిడిగా జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల దుమ్ము, ధూళి వ్యాప్తి చెంది పంట పొలాలు నాశనం అవుతున్నాయని బాధితురాలు బల్లెం గంగాభవాని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి కంపించడంతో ఇంట్లోని టెలివిజన్లు వంటి గృహోపకరణాలు పాడవుతున్నాయని, పర్యావరణ కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలపై గంగాభవాని సహా పలువురు బాధితులు గత ఏడాది నవంబర్ 17న రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అయితే క్వారీ నిర్వాహకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు దిరిసినపల్లి గ్రామ పెద్దలు బాధితులను బెదిరించి, భయపెట్టి, తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని ఫిర్యాదులను ఉపసంహరించుకునేలా చేశారని ఆరోపించారు. అయితే బల్లెం గంగాభవాని కుటుంబం మాత్రం తమ సమస్యలకు పరిష్కారం లభించే వరకు పోరాటం చేస్తామని ధైర్యంగా నిలబడి ఇప్పటికీ ఉద్యమం కొనసాగిస్తోంది. ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేస్తూ గ్రామ పెద్దలు 20 వేల రూపాయల జరిమానా విధించాలని బెదిరించారని, మానసికంగా వేధింపులకు గురిచేసి దాడులకు కూడా పాల్పడ్డారని బాధిత కుటుంబం తెలిపింది. ఇదే క్రమంలో నవంబర్ 19న తమ కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేస్తున్నట్లు గ్రామ పెద్దలు బహిరంగంగా ప్రకటించారని పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో, ఐటీడీఏ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో, జిల్లా ఎస్పీకి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి న్యాయం జరగలేదని వాపోయారు. చివరకు బాధితురాలు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, న్యూఢిల్లీకి ఫిర్యాదు చేయడంతో కమిషన్ స్పందించి జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. పోస్టు ద్వారా నోటీసులు అందుకున్న గంగాభవాని కుటుంబం, ఇప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. స్థానిక పోలీసులు, ఐటీడీఏ అధికారులు, జిల్లా పరిపాలన, గనుల శాఖ నిర్లక్ష్యం వల్లే తమకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో వచ్చిన రంపచోడవరం ఎమ్మార్వో, పాడేరు గనుల శాఖ అధికారి నవంబర్ 24న తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆదివాసీ నాయకులపై ప్రజలను రెచ్చగొట్టి దాడులు చేయించారని ఆరోపించారు. ఈ అంశంపై కూడా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని బల్లెం గంగాభవాని స్పష్టం చేశారు.

## యువతకు క్రీడా కిట్టులను పంపిణీ చేసిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మకర సంక్రాంతి సందర్భంగా యువతకు క్రీడ సామాగ్రిని మంగళవారం నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోబడకుండా క్రీడల పట్ల ఆసక్తికరంగా ఉండడానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం సాంప్రదాయాల కి అనుగుణంగా సంక్రాంతి జరుపుకోవాలని చెప్పడం హర్షనీయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువత తదితరులు పాల్గొన్నారు

## ఆలమూరు గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షలు విరాళం ఇచ్చిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, జనవరి 13(అఖండ భూమి న్యూస్):**మండల కేంద్రం ఆలమూరులో గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణము సుమారు కోటి యాభై లక్షల రూపాయలతో ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు ఆధ్వర్యంలో జరుగుచున్నది. ఈ ఆలయ నిర్మాణానికి తనవంతుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు రూ. 2 లక్షలు వంటిపల్లి పాపారావు చేతులు మీదుగా మంగళవారం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ ఆలమూరు గ్రామవాసుల్ని రక్షించే గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం అత్యంత సుందరంగా వైభవంగా జరగడం చాలా సంతోషంగా ఉందని, ఈ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరూ సహాయ సహకారాలు అందించాలని, అలాగే మండలంలోని మిగతా గ్రామాల వారు కూడా ఈ ఆలయ నిర్మాణానికి విరివిగా విరాళాలు ఇచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుచున్నానని డాక్టర్ చల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ పూజారి వేదుల లక్ష్మణశర్మ, గన్ని బాబి, బంద మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే శిరీషాదేవి భరోసా











## ఫ్లోరైడ్ బాధితుల సమస్యలపై తక్షణ చర్యలు

**రంపచోడవరం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం పిడతమామిడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం తరపున అన్నివేళలా ఆదుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. మంగళవారం ఆమె గ్రామాన్ని సందర్శించి ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన విధానాన్ని బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల వేదనను చూసి ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. పూర్తిగా ఇళ్లు దగ్ధమై, సర్వస్వం కోల్పోయిన గంజిటి భూషణం, గంజిటి ప్రభాకర్, రాజుల కుటుంబాలను గంగవరం మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తన వంతు సహాయాన్ని అందించారు. ప్రమాదంలో రెండు లక్షల రూపాయల నగదు, బంగారం, గృహోపకరణాలు కాలిపోయాయని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం ద్వారా అందే అన్ని సదుపాయాలు కల్పించి బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నిత్యావసర వస్తువులు, దుస్తులు, బియ్యం, నగదు అందజేసి, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. తరచూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరుగుతూ ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫ్లోరైడ్ బాధితులకు అండగా నిలుస్తాం గంగవరం మండలం పిడతమామిడి సుబ్బయమ్మపేట కాలువవీధిలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న ప్రజలను ఎమ్మెల్యే శిరీషాదేవి పరామర్శించారు. ఇటీవల కాలు శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న తెదేపా కార్యకర్త సేనాపతి వీరబాబు కుటుంబాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో తాగునీటి సదుపాయం, రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఫ్లోరైడ్ ప్రభావంతో గ్రామంలో పలువురికి కాళ్లు వంకరగా మారి నడవలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు తమ కాళ్లను ఆమెకు చూపించారు. వెంటనే స్పందించిన ఆమె గ్రామీణ నీటి సరఫరా శాఖ, వైద్య శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీటి నమూనాలు పరీక్షించి త్వరగా నివేదిక అందించాలని సూచించారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే, అందరికీ నాణ్యమైన తాగునీరు, సరైన వైద్యం అందేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, సహకార సంఘం చైర్మన్ పాము అర్జున్, రాష్ట్ర రైతు విభాగం నాయకుడు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ సర్పంచ్ కారం పరమేష్ దొర, తెదేపా నాయకులు సేనాపతి రాంబాబు, ముర్ల రామకిషోర్ రెడ్డి, సింగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, జగ్గు కాటమస్వామి, కనిగిరి సుబ్బు, సింహాద్రి శ్రీపాండు, చలుమర్తి బాపిరెడ్డి, బూడిన శివ, నిడమర్తి శ్రీను, సేనాపతి త్రిమూర్తులు, వర్రే శ్రీను, పేనేటి లక్ష్మణ రెడ్డి, కారం రాజ్‌కుమార్ దొర, పిడతమామిడి, వేములోవ గ్రామ కార్యకర్తలు, గంగవరం తహసీల్దార్ శ్రీనివాసరావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి దేవీపట్నం

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభంలో సిద్ధార్థ దొర పిలుపు



**రంపచోడవరం నియోజకవర్గం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం పరిధిలోని దేవీపట్నం మండలం చొప్పకొండ పంచాయతీలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా పోటీలను ప్రముఖ న్యాయవాది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంపచోడవరం నియోజకవర్గ యువజన నాయకుడు పండ సిద్ధార్థ దొర ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొన్న 15 జట్ల క్రీడాకారులను ఆయన కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం యువ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత మద్యపానం, మత్తు పదార్థాలకు బానిసలవకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని యువతలో పెంచుతాయని ఆయన తెలిపారు. క్రీడల ద్వారా గ్రామీణ యువత తమ ప్రతిభను వెలికి తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి యువకుడు క్రీడల్లో పాల్గొనడం అవసరమని సిద్ధార్థ దొర పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శరభవరం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, చొప్పకొండ సర్పంచ్ కర్రి చిన్నబుల్లబ్బాయి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సామాజిక మాధ్యమాల కన్వీనర్ రాపాక సుధీర్ రాజు, గండి పోచమ్మ దేవస్థానం చైర్మన్ ఎం. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ బొజ్జి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కర్రి అబ్బాయి రెడ్డి, రాయవరం యువజన అధ్యక్షుడు శివ, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, గ్రామీణ ప్రాంత యువత నుంచి మంచి స్పందన లభించింది.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలోఅగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు డిమాండ్ చేశారు. మంగళవారం సార్లంక గ్రామంలో పార్టీ శ్రేణులతో గిరిబాబు పర్యటించి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించి జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంలో కోల్పోయిన సుమారు 40 కుటుంబాలకు 25 కేజీలు రైస్, నిత్యవసర వస్తువులు, పంపిణీ చేశారు.గిరిబాబు మాట్లాడుతూ సార్లంక గ్రామం లో రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు పూర్తిగా అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి సర్వస్వం కోల్పోయి న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పక్కా ఇళ్ళు నిర్మించి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్లంక గ్రామం లోనే బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్ళు నిర్మించాలని వేరే చోట ఇవ్వకుండా కొన్ని ఏళ్ళు నుండి సార్లంక గ్రామం లోనే జీవినం గడుపుతున్నారని వారి కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా దృష్టి కి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గొల్లు దివాణం, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివ కుమారి, వాసిరెడ్డి జమిల్, వాసిరెడ్డి భాస్కరబాబు, సుంకర రాంబాబు, అడపా సోమేశ్, రాయపురెడ్డి ప్రసాద్, గొల్లు వెంకట రమణ, చెన్నాడా సత్తిబాబు, కేదారిశెట్టి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

నంద్యాల జిల్లా కలెక్టర్.. జి.రాజకుమారి.....

వ్యవసాయ సేవలు రైతుల ప్రగతికి దోహదపడాలిలి...

సామూహిక ఎలుకల నివారణతో దిగుబడులు పెంచాలి...

నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి...



**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సేవలో నిబద్ధతతో పనిచేసి వారిని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతుల సేవలో వ్యవసాయ అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. డైరీలో పొందుపరిచిన క్వాలిటీ కంట్రోల్ నిబంధనల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎలుకల నివారణకు సంబంధించిన పాంప్లెట్లు, పోస్టర్లను విడుదల చేశారు. పంట విత్తనం నుంచి కోత వరకు ఎలుకల వల్ల నష్టం జరుగుతున్నందున రైతులు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో పాల్గొని మెరుగైన దిగుబడులు, అధిక లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారులు మరియు ఏపీ వ్యవసాయ అధికారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోకవరం ఆసుపత్రిలో సేవా దీపం

గర్భిణీలు, రోగులకు నిత్యాహారం పంపిణీ







**గోకవరం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో సామాజిక సేవే లక్ష్యంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సేవా భావనతో ముందుకు సాగుతున్న ఆయన, గోకవరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, చికిత్స కోసం వచ్చే రోగులకు నిత్యావసర ఆహారాన్ని అందజేస్తూ మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం ఎటువంటి అంతరాయం లేకుండా గోకవరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి చేరుకునే గర్భిణీ మహిళలు, రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ఎంతో కీలకమన్న భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన కొనసాగిస్తున్నారు. ఈ మంగళవారం కూడా యథవిధిగా రామసేన కార్యకర్తలు వీరబాబు, సూర్యప్రకాశ్ ఆసుపత్రికి వచ్చి గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రోగులు, గర్భిణీలు కంబాల శ్రీనివాసరావు సేవా దృక్పథన్ని అభినందించారు. తన సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. తన వద్దకు కష్టంలో ఉన్నవారు సహాయం కోరుతూ వచ్చినప్పుడు, ఎవరినీ నిరాశపరచకుండా వీలైనంత సహాయం చేసి పంపడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే తనకు ప్రథమ ప్రాధాన్యమని, సేవా మార్గంలో ముందుకు సాగుతూనే ఉంటానని స్పష్టం చేశారు. ఈ సేవా కార్యక్రమం స్థానికంగా మంచి స్పందనను పొందుతూ, సమాజంలో మానవీయ విలువలను మరింత బలపరుస్తోంది.

## సంక్రాంతి బ్రహ్మోత్సవా ల లో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు బృంగి వాహన సేవ







**శ్రీశైలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు లలో రెండవ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి. భృంగివావాన సేవ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో భృంగివాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి యం శ్రీనివాసులు, ధర్మ కర్తల మండలి దేవకి వెంకటేశ్వర్లు, ఏవి రమణ, వేద పండితులు అర్చక స్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు,,

## శ్రీ నూకాంబికా అమ్మవారి రాజగోపురములు నిర్మాణానికి భారీ విరాళం.



**ఆలమూరు, జనవరి 13(అఖండ భూమి న్యూస్):** చింతలూరు గ్రామ వాస్తవ్యులు వైట్ల రామ్మూర్తి వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు వైట్ల గంగరాజు, జయలక్ష్మి దంపతులు చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి రాజగోపురములు నిర్మాణం నిమిత్తం రూ. 1,00,116/-లు భారీ విరాళం అందించారు. దాతలను ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఆలయ ఈవో దాతలను శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు.

## ఈ నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలి... నంద్యాల జిల్లా ఎస్పీ

నంద్యాల జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.. ఐ పి ఎస్...



**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకు అందరికీ జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసినారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలందరికీ భోగభాగ్యాలను, సుఖసంతోషాలను, అందించాలని, సంక్రాంతి పండుగను తెలుగు సంస్కృతి సాంప్రదాయాలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా రోడ్లపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటార్ సైకిల్ పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జంబియా జాతీయ అసెంబ్లీ స్వీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, ఆమె బృందనికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి.శబరి ఘన స్వాగతం



**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** న్యూఢిల్లీ పర్యటనకు వచ్చిన జాంబియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, ఆమె ప్రతినిధి బృందాన్ని మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి హృదయపూర్వకంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, కామన్వెల్త్ శాసనసభల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం, పాలన, శాసన విధానాలలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడం లక్ష్యంగా ఉన్న ఒక ముఖ్యమైన వేదిక అయిన కామన్వెల్త్ స్పీకర్లు, అధ్యక్షత వహించే అధికారుల 28వ సమావేశంలో పాల్గొనడానికి ప్రతినిధి బృందం భారతదేశాన్ని సందర్శిస్తోందని, అందులో భాగంగా ఢిల్లీకి వచ్చిన జాంబియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, వారి ప్రతినిధుల బృందాన్ని భారత దేశం తరుపున తాను స్వాగతం పలికినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ, సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమం

ముఖ్యఅతిథిగా... నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య..





**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మిడ్తూరు మండలం మాసపేట గ్రామపంచాయతీ ఉప్పాలదడియ గ్రామానికి చెందిన షేక్ సోఫియాబి కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫ్ఙ) నుంచి మంజూరైన రూ.63,781/- విలువైన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి, వంగాల శివరామి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ సర్వోతం రెడ్డి, చింతలపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహ గౌడ్, గోకారి, గుడిపాడు మహేష్, మనోహర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రమణా రెడ్డి, దేరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నాగేంద్ర, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఐ.వై. రాజు మరియు వారి బృందం, పశ్చిమగోదావరి జిల్లా వారిచే వాయిద్య కచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ వాయిద్య కచేరి కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో వినాయక ప్రార్థన, వాతాపిగణపతిం, పంచరత్నకృతి, పాపనాశన శివంకృతి, శివశంభో తదితర గీతాలను ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమములో క్లారెట్ సహకారాన్ని శ్రీ ఐ.వై. రాజు, వయోలిన్ సహకారాన్ని శ్రీ పురాణం గణపతిరావు, డోలు వాయిద్య సహకారాన్ని శ్రీ శ్రీనివాస్, శ్రీ ఐ. శ్రీనివాస్, మృదంగ సహకారాన్ని మురళీప్రసాద్, తంబూర సహకారాన్ని శ్రీ పురాణం అందించనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా వందప డాన్స్ అకాడమీ, తాడిపత్రి, అనంతపురం జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

అఖండ భూమి

బుధవారం 14-01-2026

## గుంతకల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శూన్యం మండిపడుతున్న... ఏడవ వార్డు వైసిపి కౌన్సిలర్ లింగన్న



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం సురేష్ జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఈ ఐదు సంవత్సరాలు కౌన్సిల్ కాలం ముగిసిపోయింది అభివృద్ధి పనులు మాత్రం శూన్యం, టెండర్లు వేస్తారు పనులు మొదలుపెట్టరు కౌన్సిల్ సమావేశాల్లో కేవలం మాట్లాడుతారు మిఠాయిలు తింటారు వెళ్లిపోతారు ఇదేమిటి అంటూ తన ఆవేదనను వైసీపీ కౌన్సిలర్ లింగన్న కౌన్సిల్ సమావేశంలో వెళ్లగక్కారు మంగళవారం కౌన్సిల్ సమావేశం లో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా కౌన్సిలర్ లింగన్న మాట్లాడుతూ అభివృద్ధి పనులకు టెండర్లు వేస్తారు గాని పనులు మాత్రం జరగడం లేదు ఏమిటిది అంటూ ప్రశ్నించారు అయినా ఒక్క అభివృద్ధి పనులు మాత్రం జరగలేదు ఇలాగే కాలానీ వెల్లుబుచ్చుతున్నారు అంటూ కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీశారు దీంతోపాటు తమకు గౌరవ వేతనం నాలుగు నెలలు అయినా ఇవ్వకుండా ప్రభుత్వం కౌన్సిలర్ల జీవితాలతో ఆట్లాడుకుంటుందని ఆయన పేర్కొన్నారు

## ఇస్మాయిల్ కుమారుడు ఇర్షాద్ పుట్టినరోజు కేక్ కటింగ్ చేసిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ కుమారుడు ఇర్షాద్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల టీడీపీ కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి , మాజీ ఎంపీపీ మంత్రు నాయక్ , మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ , వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ , పయ్యావుల ప్రసాద్ , బోగోలు సుబ్బారెడ్డి(రెంటపల్లి) , శనగ నారాయణ రెడ్డి , తోట మహేష్ నాయుడు , కొత్తమాసు సుబ్రహ్మణ్యం,కేశనపల్లి. మల్లికార్జున రావు. నెమలి పురి. సురేష్ మరియు కూటమి నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ



**నాతవరం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈఓ పీ.నారాయణమూర్తి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స వద్ద మండలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈఓ విలేకర్లతో మాట్లాడుతూ, గత నెల తాళ్లపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రావికమతం, అచ్యుతాపురం, అనకాపల్లి మండలాలకు స్వచ్ఛ రథలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. అదే తరహాలో ప్రతి మండలంలో స్వచ్ఛ రథలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ నెల 17వ తేదీన స్వచ్ఛ రథల ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని మొత్తం 36 మండలాల్లో ఈ స్వచ్ఛ రథలను ప్రారంభించనున్నట్లు సీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఏవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీఓ కె.మూర్తిబాబు, ఆర్ డబ్ల్యూఎస్ దేవదత్తు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ నాయకులు మొగల్ కరీముల్లా బేగ్ పరామర్శించిన ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలెం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ప్రస్తుతం యర్రగొండపాలెంలో కోలుకుంటున్న ముస్లిం మైనారిటీ నాయకులు మొగల్ కరిముల్లా బేగ్ ను వారి నివాసంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తే దే పా ఇంచార్జ్ గూడూరి ఏరిక్సిన్ బాబు పరామర్శించారు.అయనతోపాటు యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,యర్రగొండపాలెం మండల టీడీపీ కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి,మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్, పయ్యావుల ప్రసాద్,బోగోలు సుబ్బారెడ్డి(రెంటపల్లి),శనగ నారాయణ రెడ్డి,తోట మహేష్ నాయుడు మరియు నాయకులు పరామర్శించారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగాౌ ప్రజాసేవే ధ్యేయంగా ఎరిక్షన్ బాబు.



**యర్రగొండపాలెం, జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం నరసాయపాలెం గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రూ 20 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,యర్రగొండపాలెం మండలం అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి గారు,మండల కూటమి నాయకులు, నరసాయపాలెం గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు జి. విజయకుమార్, హైదరాబాద్ వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,001/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో మహిళల భారీ కోలాట ప్రదర్శన.



**యర్రగొండపాలెం,జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కోలాటం ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.భారీ సంఖ్యలో మహిళలు,కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిలిపారు.సంక్రాంతి సంబరాలు యర్రగొండపాలెంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

## నందికొట్కూరు మున్సిపాలిటీ వార్డులు పరిశీలించిన మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి



**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం రోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి పలు వార్డు తిరిగి ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. అందులో భాగంగా వడ్డపేట వార్డ్ ను పరిశీలించారు. అవార్డు నాయకులు వడ్డే శీను వార్డ్ సమస్యలు కమిషనర్ దృష్టికి తెలియ చేయడం జరిగింది.తర్వాత ఆయన స్పందిస్తూ మీ సమస్యల పరిష్కారానికి కమిషనర్ కృషి చేస్తాను అని చెప్పారు.

# జర్నలిస్ట్ ప్రశాంత్ కు కడసారి వీడ్కోలు

### ప్రశాంత్ మృతితో ఉలిక్కిపడ్డ బాపట్ల






**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** విశాలాంధ్ర తెలుగు దినపత్రిక బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజు (36) రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందారు.సోమవారం విధులు పూర్తిచేసుకుని నల్లమోతువారిపాలెం ఉమ్మారెడ్డి నగర్ లో ఉన్న తన నివాసానికి టు వీలర్ పై వెళుతుండగా నల్లమోతు వారి పాలెం వద్ద తమిళనాడు నుండి పాలకొల్లు వెళుతున్న ఆక్వా సీడ్స్ లారీ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన తరువాత అదే మార్గంలో లో వెళుతున్న బాపట్ల దిశ ప్రతినిధి బడుగు విజయ భరత్ ప్రమాదానికి గురైన ప్రశాంత్ ను 108 వాహనం ద్వారా బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేని కారణంగా రెండు గంటలపాటు కొన ఊపిరితో పోరాడి చివరకు తుది శ్వాస విడిచారు. ప్రశాంత్ కు భార్య, ఒక పాప, బాబు ఉన్నారు. ప్రశాంత్ అకాల మరణం కుటుంబాన్ని కలచివేయగా, జిల్లాలోని జర్నలిస్టులలో విషాదం అలుముకుంది. ప్రశాంత్ మరణ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వందలాది మంది ప్రజలు తరలివచ్చారు మంగళవారం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ పాత బస్టాండ్ చీలు రోడ్డు మీదగా కర్లపాలెం వరకు అంతిమయాత్ర కొనసాగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రశాంత్ మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసింది. మాజీ ఎమ్మెల్సీ అన్న సతీష్ ప్రభాకర్ అఖండ ఫౌండేషన్ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియ, బాపట్ల తహసీల్దార్ షేక్ షలీమా ప్రశాంత్ భౌతికకాయంపై పూలమాలను ఉంచి నివాళు లర్పించారు.అదేవిధంగా జిల్లాల్లో ఉన్న వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు వేలాదిగా పాల్గొని నివాళి అర్పించారు. గత సంవత్సరం ఉత్తమ జర్నలిస్టుగా మాజీ భారత న్యాయమూర్తి ఎన్.వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అభ్యుదయవాది ప్రశాంత్ రెండు దశాబ్దాలుగా సామాజిక సమస్యలపై కలం ద్వారా తన గళం వినిపించి ప్రజలకు చేరువయ్యాడని, చిన్న వయసులోనే మరణించడం బాధాకరమని సిపిఐ నాయకులు తన్నీరు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ మేకల ప్రసాద్, బహుజన కెరటాలు పల్నాటి శ్రీరాములు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.అంతిమ యాత్రలో ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# డ్రాగన్ పడవల పోటీలతో ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి వేగవంతం... జిల్లా టిడిపి అధ్యక్షులు



ఉత్సవాల లో పాల్గొన్న జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు ఎమ్మెల్యే నెహ్రూ సతీమణి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రీమ్మలపూడి సత్యనారాయణమూర్తి..

**జగ్గంపేట జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలతో కోనసీమకు మకర సంక్రాంతి మూడు రోజుల ముందే వచ్చిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. మంగళవారం లొల్లలాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ లలో అనంతరం డ్రాగన్ పడవల సెమీఫైనల్స్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఉత్సవాల లో పాల్గొన్న జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు ఎమ్మెల్యే నెహ్రూ సతీమణి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రీ మ్మలపూడిసత్యనారాయణమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉండ్రాజవరపు లజపతిరాయ్, జిల్లా సలహాదారులు కంటే ఉదయభాస్కర్ చౌదరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ మించిన అందాలు కోనసీమలో ఉన్నాయని ఆత్రేయపురం ఉత్సవం ప్రపంచానికి చాటిందని తెలిపారు. ఆత్రేయపురం పూతరేకులకు ప్రసిద్ధి అని చిన్న గ్రామం అయినా పూతరేకులతో తెలుగు సంస్కృతిలో ప్రత్యేక స్థానం సాధించిందని, దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిందని అన్నారు. ఈ సందర్భంగా ఏ అవసరం వచ్చినా మమ్మల్ని సంప్రదించాలని జ్యోతుల ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా వసతి మరియు శిక్షణ అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా అందిస్తామని మీకు ఏ అవసరం వచ్చినా మా దృష్టి తీసుకురావాలని ముందస్తుగా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం సభ్యులకు నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా జ్యోతుల ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయమైనవని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ నాయకులు. కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యానంద రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జ్యోతుల నవీన్ గారిని లక్ష్మీదేవిగారిని జ్యోతుల మణమ్మ గారిని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ గారిని మేళ తాళాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు . కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జోతుల నవీన్ గారు జ్యోతుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జోతుల మణమ్మ గారు ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల శాసనమండలి సభ్యులు పేరా భక్తుల రాజశేఖరం గారు ముఖ్యఅతిథిగా పాల్గొని పడవలు మరియు పతంగుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాలు 2026 నిర్వాహకులకు ఎంతటి చక్కటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మిడుతూరు మండలం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు తక్షణమే ప్రారంభించాలి

### సిపిఐఎంఎల్.లిబరేషన్ పార్టీ డిమాండ్.....



**నందికొట్కూరు జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మిడుతూరు మండల కేంద్రంలో లిబరేషన్ పార్టీ మండల కమిటీ సమావేశం . మేకల శేఖర్. అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు. పాల్గొనడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై నెలలో మల్యాల హంద్రీనీవా పథకం ద్వారా నీటిని విడుదల చేయడానికి వచ్చిన సందర్భంగా మిడుతూరు మండలం. మల్యాల హంద్రీనీవా ద్వారా మల్యాల నుండి బ్రాహ్మణ కొట్కూరు . 19 .కిలోమీటర్ల దగ్గర స్లూయిస్. ఏర్పాటు చేసి 6000 ఎకరాలకు పంట పొలాలకు సాగునీటిని అందించడానికి.మిడుతూరు మండల ఎత్తిపోతల పథకానికి 60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని దాదాపు.6. మాసాలు కావస్తున్న. సర్వే మొదలుపెట్టలేదన్నారు తక్షణమే ఎంపీ, ఎమ్మెల్యే పనులు. ప్రారంభించాలని కోరారు అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్ కట్ట మరమ్మత్తులు చేయడానికి. 32 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తక్షణమే పనులు అమలు చేస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత నందికొట్కూరు ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించడం జరిగిందని నేటికిని ఆ వైపుగా చూసే పరిస్థితి లేదన్నారు కనీసం ఈ సంవత్సరమైనా అలగనూరు రిజర్వాయర్ ను కట్ట నిర్మాణం పూర్తి చేసి రైతాంగానికి త్రాగు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి మేకల శేఖర్,నందికొట్కూరు మండలం కార్యదర్శి. కాటే పోగు. సామన్న,మండల కమిటీ సభ్యులు వడ్డే నాగరాజు, చెరుకు చెర్ల గాబ్రియల్,ఎ. వెంకటస్వామి,బి సోమ నాయుడు,ఇస్రాయిల్, తొగట తిరుపాలు, బి.మద్దిలేటి, షేక్ కలాం,భాష. తదితరులు పాల్గొన్నారు

## సర్వే చేసి కాలువలకు గట్లు కట్టించాలి,నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్.



**ఆలమూరు, జనవరి 13(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ మంగళవారం ఆరోపించారు.భూస్వాములు కాలువ గట్లను నరికేసి పొలాల్లో కలిపేసుకోవడం వల్ల నీరు పొంగి పంటలు మునుగుతున్నాయని వాపోయారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి సర్వే నిర్వహించాలని,కాలువలకు గట్లు నిర్మించి తమను ఆదుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గంట సుబ్బారావు కలిసిన టీడీపీ నాయకులు?




**శ్రీశైలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు 2వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గంటా సుబ్బారావును టిడిపి, నాయకులు ఆశాది ప్రవీణ్ తేజ,మర్యాదపూర్వకంగా . ఆయనను కలిశారు అనంతరం శాలవాతో సత్కరించి, మిఠాయిలు తినిపించారు,, ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో అడ్వకేట్ చిలకపాటి రామచంద్రుడు, చందం గాలయ్య, యూసఫ్, కొంగలేటి సూర్యనారాయణ, ఉమ్మడి శేషయ్య, డాల యోహాన్, శ్రీరామ్ ప్రసన్నకుమార్, తదితర టిడిపి నాయకులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు ,,

## ఘనంగా గోకవరం మండలం టిడిపి నేత దాసరి సీతారామకృష్ణ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి సీతారామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి సీతారామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని దీవించారు. ఈ సందర్భంగా సీతారామకృష్ణ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయనకు ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, దాపర్తి సీతారామయ్య, మండపాక అప్పన్న దొర, గద్దె మారుతి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోడి పందెంలు , జూదం, బెట్టింగ్ ఆడితే కఠిన చర్యలు తప్పవు... కసాపురం సబ్ ఇన్స్పెక్టర్ టిపి వెంకటస్వామి



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తర్వుల మేరకు గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు కసాపురం ఎస్సై వెంకటస్వామి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా కోడి పందెంలు కానీ, జూదం కానీ బెట్టింగ్,పావురాల పందెంలు కానీ ఆడితే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని జంతు హింస నిరోధక చట్టం 1960 , జూద నిరోధక చట్టం 1974 ప్రకారంగా కేసులు నమోదు చేస్తామని ముఖ్యంగా ప్రజలందరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు మరియు బంధువులతో సంతోషంగా ఆనందంగా పండుగను జరుపుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్ తరపున సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తూ కసాపురం సబ్ ఇన్స్పెక్టర్ టిపి వెంకటస్వామి...

## నాతవరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ







**నాతవరం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈఓ పీ.నారాయణమూర్తి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స వద్ద మండలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈఓ విలేకర్లతో మాట్లాడుతూ నాతవరం మండల పరిషత్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రికార్డులు నిర్వహణ బాగుందని చెప్పారు. గత నెల తాళ్లపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రావికమతం, అచ్యుతాపురం, అనకాపల్లి మండలాలకు స్వచ్ఛ రథలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. అదే తరహాలో ప్రతి మండలంలో స్వచ్ఛ రథలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ నెల 17వ తేదీన స్వచ్ఛ రథల ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని మొత్తం 36 మండలాల్లో ఈ స్వచ్ఛ రథలను ప్రారంభించనున్నట్లు సీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, ఎంపీడీఓ ఎంఎస్. శ్రీనివాస్, ఏవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీఓ కె.మూర్తిబాబు, ఆర్ డబ్ల్యూఎస్ దేవదత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి.

**యధావిధిగా కొనసాగిస్తే ప్రజా ఆగ్రహానికి బిజెపి ప్రభుత్వం పతనం కాక తప్పదు.**

**ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్ హెచ్చరిక..**







**ఆలేరు జనవరి 13. (అఖండభూమి న్యూస్):** 2025 సంవత్సరం చివరలో పార్లమెంటులో ఇలాంటి చర్చలు లేకుండానే బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏకపక్షంగా, కుట్రపూరితంగా ఆమోదించుకున్న నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ (ముసాయిదా) బిల్లు, వికసిత్ భారత్ జి రాంజీ బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మదనపల్లి, టంగుటూరు, మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తి గ్రామాలలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బిల్లుల ప్రతులను వారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు మార్చుకోకుంటే ప్రజలు, రైతులు, కూలీలు, కార్మికులు తిరగబడక తప్పదని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వారు విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి జి రాంజీ చట్టం ఉపాధి హామీ పని హక్కును రద్దుచేసి, మరొక సంక్షేమ పథకంగా మార్చి వేసిందని అన్నారు. నూతన ఉపాధి హామీ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులపై, దయా దక్షిణాలపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండే 60 రోజులు ఈ చట్టం కింద పనులను నిషేధించిందని తెలిపారు. గతంలో ఏడు గంటలను పని దినంగా గుర్తించగా, ప్రస్తుతం ఎనిమిది గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తూ, ప్రస్తుతం 12 గంటల వరకు పొడిగించుకునేందుకు నూతన చట్టంలో పొందుపరిచారని స్పష్టం చేశారు. గతంలో పనిముట్లతో కూలీలకు అవకాశం కల్పిస్తే (గతంలో యంత్రాల వినియోగం కనిష్ట స్థాయిలో ఉండగా), ప్రస్తుతం 40 శాతానికి పెంచాలని భావిస్తూ, ఆధునిక యాజమాన్య పద్ధతుల పేరిట కూలీల ఉపాధిని కొల్లగొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కూలీలకు బయోమెట్రిక్, మొబైల్ లేదా డ్రోన్ల ద్వారా ఫోటోల పర్యవేక్షణ పెట్టారని అన్నారు. బడ్జెట్ కేటాయింపులను బట్టి పనుల కల్పన ఉంటుంది తప్ప అవసరాలను బట్టి పనుల కేటాయింపు జరగదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన ప్రధానంగా రాష్ట్రాల పరిధిలోనిదని అన్నారు. నూత నూతన చట్టం ద్వారా కేంద్రం తమ చేతుల్లోకి తీసుకొని, రాష్ట్రాలు, గ్రామ పంచాయతీల పని ప్రాతిపదికన వరకే పరిమితం చేస్తుందని చెప్పారు. ఈ పథకం కింద అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతానికి తగ్గించుకొని, రాష్ట్రాల వాటరు 40 శాతానికి పెంచుతూ, రాష్ట్రాలపై అదనపు బారాలు మోపేందుకు కుట్రలు చేసిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం భవిష్యత్తులో రద్దు చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు తనదైన శైలిలో కుట్రలు చేస్తూ, ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు నూతన పథకం ప్రవేశపెట్టి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని విభి జీ రామ్ జి చట్టంగా రూపొందించి, మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ, ఉపాధిని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలపై అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రజా సంఘాల నాయకులు చీరబోయిన కొమురయ్య, ఐల యాకయ్య, కుర్రి మార్కండేయ, చింతకింది సత్యనారాయణ, గాజుల వెంకటేష్, ఇరుగదిండ్ల వెంకటేష్, బుడిగే లక్ష్మయ్య, గాజుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పై అయోమయం

**-అనువైన స్థలాలను పరిశీలించిన కలెక్టర్..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 13 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఆర్మూర్ శివారు అంకాపూర్ వద్ద నిర్మాణం అవుతుందా, పిప్పిరి రోడ్డులో నిర్మాణం అవుతుందా అనేదానిపై అయోమయం నెలకొంది. ఆర్మూర్ శివారు అంకాపూర్ వద్ద నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పట్టుబడుతుంటే, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి పట్టుబడుతున్నారు. తాజాగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెండు స్థలాలను పరిశీలించడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఇద్దరూ ప్రతినిధుల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మధ్య వేరే ప్రాంతానికి తరలిపోయే అవకాశాలు లేకపోలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఆర్మూర్ శివారులోని పిప్రి రోడ్డులో గల స్థలంతో పాటు, అంకాపూర్ శివారులోని స్థలాన్ని స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. సమగ్ర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని అన్నారు. ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగం సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.





# పనికిరాదు వేగం తిరిగిరాదు ప్రాణం






**బెల్లంపల్లి జనవరి 13(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్లో రహదారి వారోత్సవల్లో భాగంగా మంగళవారం రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా,మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్‌లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని,వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.అలాగే మద్యం సేవించి,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండి అర్హత కలిగినవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని,వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను వెంట తీసుకెళ్లాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయడం జరుగుతుందని,అయినప్పటికీ వాహనం నడిపితే సంబంధిత వ్యక్తి లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ నెల 24వరకు రహదారి భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించి,కుటుంబ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇదే కార్యక్రమంలో తాండూర్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు రూ.10,000/- ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరో రూ.10,000/-ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా

# 16, 17 తేదీలలో జిల్లా వ్యాప్తంగా జీపు జాత.

**19న జిల్లా కేంద్రంలోని రైతుబజార్ దగ్గర నిరసన, సభ కార్యక్రమాలను విజయవంతం చేయాలి....**

**సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు...**



**భువనగిరి జనవరి 13 (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పార్లమెంటులో ఇటీవల తీసుకువచ్చిన లేబర్ కోడ్లు, విబి జీ రాంజీ చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సువర్ణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జనవరి 16, 17 తేదీలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు జాత, జనవరి 19న జిల్లా జిల్లా కేంద్రంలోని రైతుబజార్ దగ్గర నిర్వహిస్తున్న నిరసన, సభ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశంలు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జీపు జాత, నిరసన సభ కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కార్మిక వ్యతిరేకంగా, వారి హక్కులను చట్టాల ద్వారా కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, ప్రజలపై భారము మోపుతున్నారని మండిపడ్డారు. కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, జీవోలను మార్చి అన్ని వర్గాల పొట్టలను కొడుతున్నారని అన్నారు. ఇటీవల పార్లమెంటులో తనకు ఎంపీల బలం ఉందనే భావనతో భావనతో ఇష్టం వచ్చినట్లు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లు, వి బి జి రాంజీ చట్టం, జాతీయ విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం తీసుకువచ్చారని చెప్పారు. ఈ చట్టాలు అమల్లోకి వస్తే జిల్లాలలో పనిచేస్తున్న పరిశ్రమా కార్మికులు ప్రస్తుతం పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా కార్మికులతో పని చేయించుకుంటారని అన్నారు. కార్మికులపై మరింత నిర్బంధం పెరిగిపోయి, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం ఉంది తీసేస్తారని తెలిపారు. కార్మికులు సంఘాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభావం స్కీం వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికులపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి, ఎలాంటి హక్కులు లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ప్రైవేటీకరణ దేశవ్యాప్తంగా అమలు చేసినకి మోడీ ప్రభుత్వం ముందుకు వస్తుందని హెచ్చరించారు. విద్యుత్తు సవరణ చట్టం అమలు అయితే రైతాంగం చేసిన శ్రమ అంతా విద్యుత్ బిల్లులకే సరిపోతుందని అన్నారు. రైతాంగం అప్పుల పాలై గతంలో మాదిరిగా ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని హెచ్చరించారు. వ్యవసాయాన్ని వదిలిపెట్టి, పట్టణాలకు వలసలు వెళ్లి, కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు మళ్లీ దాపురిస్తాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్ గా మార్చి, నూటికి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం భరిస్తూ, 40% నిధులు రాష్ట్రాలు భరించేలా పార్లమెంటులో దొడ్డిదారిన ఆమోదం తీసుకున్నదని ఆరోపించారు. వి బి జి రాంజీ చట్టం అమలు అయితే జిల్లాలలో ఉపాధి హామీ పనులు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితిలు ఉంటాయని అన్నారు. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరగనున్నాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాల మీద కేంద్రం పెత్తనం చేయనున్నదని అన్నారు. విత్తన ఉత్పత్తిలో బహుళ జాతి కంపెనీల ప్రమేయం పెరగనున్నదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీలను ఇచ్చిందని గుర్తు చేశారు. ఒక్కసారి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలకు ప్రతిఏటా బడ్జెట్లో నిధుల కోతలను విధిస్తూ, పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల వేతనాలను పెంచకుండా, కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అనేక కుట్రలను ఈ సందర్భంగా వివరించారు. ఒక కార్మికునికి దినసరి వేతనం 265 రూపాయలు నిర్వహించారని చెప్పారు. 265 రూపాయలతో ఒక వ్యక్తి బతకలేని పరిస్థితులలో ఒక కుటుంబం ఎలా జీవిస్తుందని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతాంగానికి కనీసం మద్దతు ధరలు అందించేందుకు, వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచేందుకు బిజెపి ప్రభుత్వానికి చేతులు రావడంలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ జనవరి 16న జిల్లాలోని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, భూదాన్ పోచంపల్లి, బీబీనగర్ మండలాలలో జీపుజాత ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. 17న భువనగిరి, బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూర్, ఆత్మకూర్ ఎం, మోత్కూర్ మండలాలలో జీపు జాత ప్రచారం నిర్వహించి, వందలాది మంది కార్మికులతో, కర్షకులతో, వ్యవసాయ కూలీలతో జనవరి 19 జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మద్దేబోయిన సుందర్, తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్. జనవరి 13. (అఖండ భూమి న్యూస్ ) :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేకుండా సమాన న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముడా నిధులు రూ.35 లక్షల వ్యయంతో మహబూబ్‌నగర్ నగరంలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల గణేష్ భవన్‌లో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించగా, ఎర్రగుంట సాయి బాబా దేవాలయం సమీపంలో మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే కోయిల్‌కొండ ఎక్స్ రోడ్ సమీపంలో రూ.10 లక్షల ముడా నిధులతో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, శాంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్, చందు యాదవ్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు యాది రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి బాలయ్య, లక్ష్మణ్, విగ్నేష్ కాంత్, హనుమంతు, శ్రీశైలం, దయానంద్, శంకర్, లక్ష్మణ్ రావు, అర్వెద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ MDCA గ్రౌండ్‌లో కాకా వెంకట్ స్వామి మెమోరియల్ T-20 క్రికెట్ లీగ్






**మహబూబ్ నగర్. జనవరి 13. (అఖండ భూమి న్యూస్ ) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీణజూ క్రికెట్ గ్రౌండ్‌లో కాకా వెంకట్ స్వామి మెమోరియల్ T-20 క్రికెట్ లీగ్ను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి అసోసియేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించి, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్, అశోక్, రాజశేఖర్, లక్ష్మీకాంత్ రావు, చంద్రమౌళి, లక్ష్మీ నారాయణ, కోచ్ అబ్దుల్లా, సీనియర్ క్రికెటర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేవిలో అధికారులుగా సేవలు అందిస్తారా.



**ఆలేరు జనవరి 13. (అఖండభూమి న్యూస్):** భారత నేవీలో షార్టు సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్సి) ద్వారా వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ నోటిఫికేషన్ ద్వారా వివిధ బ్రాంచ్లలో అధికారుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నిర్విత కాలానికి షార్ట్ సర్వీస్ కమిషన్ కింద నియమకం కల్పిస్తారు. నోటిఫికేషన్ ప్రకారం జనవరి 24 నుండి ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 24 వరకు చివరి తేదీగా నేవీ ప్రకటించింది. అభ్యర్థులు మరింత సమాచారం కోసం యశీఅఅఅఅఎఋఅఋజఎ,స్త్రశీజ,అఅ లో లాగిన్ అయి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

# గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ నవీన్ కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్.



**బొమ్మలరామారం జనవరి 13 (అఖండభూమి న్యూస్):** గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని కోరుతూ మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేని పల్లి గ్రామ సర్పంచ్ బట్కూరి బీరప్ప ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పుర ప్రముఖులు ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల స్థలంలో విద్యార్థులకు నూతన తరగతి గది నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామం నుండి కళాశాలలకు, వివిధ పనుల కోసం ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం కుషాయిగూడ, చెంగిచెర్ల డిపోల నుండి బస్సులను సమయానికి నడపాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఆయా డిపో మేనేజర్లతో చరవాణిలో సంభాషించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. త్వరలోనే పాఠశాలను సందర్శించి, నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రతి తరానికి వివేకానంద సూక్తులు మార్గంగా నిలుస్తాయి.





**చౌటుప్పల్ జనవరి 13. (అఖండభూమి న్యూస్):** ప్రతి తరానికి వివేకానంద సూక్తులు దారి దీపంలా నిలుస్తాయని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు పోట్టబత్తిని యాదగిరి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఎల్లం బావి గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు పోబత్తిని యాదగిరి, గ్రామ సర్పంచ్ గంజి వనజ కృష్ణ లతో కలిసి ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రబోధాత్మకథ ప్రసంగాలతో భారతదేశమే కాకుండా ప్రపంచానికి ఆత్మబంధువుగా స్వామి వివేకానంద నిలిచారని కొనియాడారు. స్వామి వివేకానంద ముఖ్యంగా యువతను మేల్కొల్పి, కార్ యోన్ ముక్కుల్ని చేయడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి కార్యాన్ని అయిన సాధించవచ్చునని ఆయన తన ప్రసంగాలతో రుజువు చేశారు. పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే, ఆత్మవిశ్వాసం విజయ చీరాల వైపు నడిపిస్తుందని ఆయన అనేక సందర్భాలలో తెలిపేవారు. లక్ష్యసాధనలో అవరోధాలు ఎన్నో ఎదురవుతాయని అయినప్పటికీ నిష్ప చెందకుండా అనుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించకూడదని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులతో పాటు వ్యక్తిగత విజయాన్ని, సమాజ అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరూ వివేకానంద సూక్తులు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం ఉపాధ్యక్షులు గుర్రం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జెల్ల శోభన్, సాంస్కృతిక కార్యదర్శి ఇమ్మడి ఈశ్వర్, కోశాధికారి ఏలే మురళి, క్రీడల కార్యదర్శి వనం రాఘవేందర్, కార్యవర్గ సభ్యులు దీకొండ శ్రీనివాస్, కాంతయ్య, తాటి జానకి రాములు, బత్తుల హరీష్, పున్న సురేష్, ఏల్లంబావి, కొయ్యలగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 14-01-2026

# చైనా మాంజా చుట్టుకుని కోసుకుపోయిన ఏఎస్ఐ గొంతు.



**హైదరాబాద్ జనవరి 13 (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని ఉప్పల్ ఎగ్జిబిషన్లో విధులను నిర్వహించేందుకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మంగళవారం నాడు స్వరూప్ నగర్ సమీపంలో ఏఎస్ఐ మెడకు చిక్కుకున్న చైనా మంచ. తీవ్ర రక్తస్రావం అవడంతో ఏఎస్సైని చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించిన స్థానికులు.

## ఖమ్మం బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలి.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శనలు.





**ఆలేరు జనవరి 13 (అఖండభూమి న్యూస్):** సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ లు ప్రజలను కోరారు. ఖమ్మం బహిరంగ సభ సందర్భంగా సిపిఐ పార్టీ విశిష్టతను వివరిస్తూ కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు ఇంజ హేమలత, నాయకులు గిరవైన స్వామి, బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.....

## ముకమామిడి ప్రాజెక్టులో రొయ్యపిల్లలు విడుదల చేసిన సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి



**ములకలపల్లి, జనవరి 13(అఖండ భూమి న్యూస్)** ములకలపల్లి మండలం మూకమామిడి పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న మూకమామిడి ప్రాజెక్టులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100% సబ్సిడీతో మత్స్యకార సొసైటీ రైతులకు విడుదలైన లక్ష రొయ్య పిల్లలను మూకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి చేతుల మీదిగా విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అధికారులు మీడియం మంగరాజు,కుంజ సూర్యప్రకాష్ మరియు సంఘ సభ్యులు కీసరి వెంకటేశ్వర్లు, కొర్సా నాగేశ్వరావు, కీసరి రాములు పైదా కోటేష్ మరియు రైతులు సున్నం వీరస్వామి,మడకం రాజులు,గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించిన సర్పంచ్.





**ఆలేరు జనవరి 13 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులతో పాటు మహిళలు కోలాటాలు ఆడుతూ, పాటలు పాడారు. గంగిరెద్దుల ఆటలతో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సంతోషకరమని అన్నారు. ప్రజలు పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు తల వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. పండుగలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తానని చెప్పారు. పల్లెల్లో పండుగ వాతావరణాన్ని చూసి, పట్టణంలో నివసిస్తున్న గ్రామ ప్రజలు పండుగ సమయాలలో పల్లెలకు తరలివచ్చేందుకు మన గ్రామం నుండే కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. మహిళల హక్కుల కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న 130 మంది మహిళలకు ముఖ్య అతిథులతో అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సీఐ యాలాద్రి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వై వెంకటేశ్వర్లు, జూకంటి బాబు, గంగుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బి అక్షయ, దాసి శంకర్, బండి శ్రీను, నీల రామన్న, సముద్రాల కుమార్, వార్డు సభ్యులు భీమ్ రెడ్డి అనుష, పూల నాగయ్య, డాన్స్ మాస్టర్ వేణు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## జయహెూ హైదరాబాద్ కార్యక్రమంలో LIC ఏజెంట్లకు ఘన సన్మానం



**గండీడ్. జనవరి 13. (అఖండ భూమి న్యూస్ ) :** జయహెూ హైదరాబాద్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏజెంట్, జోనల్ మేనేజర్, క్లబ్ మెంబర్ ఒ వీణ= అయిన ఈశ్వరయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ (హైదరాబాద్) సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ రావు, మేనేజర్ (సేల్స్) సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, ఏబీఎం సుందర్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ కె. శ్రీశైలం పాల్గొని ఈశ్వరయ్య దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ, దేశంలో ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసీ (ా×జ) సేవలు అత్యంత కీలకమని అన్నారు. లాభాల కంటే ప్రజల రక్షణే లక్ష్యంగా ఎల్ఐసీ పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఐఆర్డీఏ నిబంధనల ప్రకారం ఇతర సంస్థలకు నష్టాల సమయంలో గరిష్ఠంగా ఐదు లక్షల వరకు మాత్రమే సార్వభౌమ గ్యారంటీ ఉంటే, ఎల్ఐసీ సంస్థకు వంద శాతం సార్వభౌమ గ్యారంటీ ఉందని తెలిపారు. అలాగే 12-01-2026 తేదీన 'జీవన్ ఉత్సవ్ణ పాలసీ సింగిల్ ప్రీమియం పథకం ప్రారంభమైందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మహిళా బ్యాంక్ మేనేజర్ శమంత, క్యాషియర్ భూదేవి, పలువురు సర్పంచులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు.



**రాజపేట జనవరి 13 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రేణిగుంట గ్రామానికి చెందిన మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఆయన స్వగ్రామం రేణిగుంటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యల హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, చాలు వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, జర్నలిస్టులు, మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# భూభారతి కుంభకోణంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్లు.

ప్రభుత్వ సొమ్ము 68, 11, 727 లక్షలు స్వాహా.

రైతులకు నోటీసులు అందే యోచనలో అధికారులు.

ఏడుగురుపై కేసు నమోదు.

జిల్లాలో అత్యధికంగా దారి మళ్లించిన జిల్లా పాండు పావని దంపతులు.




**రాజపేట జనవరి 13 (అఖండభూమి న్యూస్):** భూభారతి ద్వారా ప్రభుత్వానికి దక్కాల్సిన స్టాంపు డ్యూటీ డబ్బులు, భూభారతి స్కామ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని 12 మంది డాక్యుమెంట్ రైటర్ల హస్తం ఉన్నట్లు మంగళవారం నాడు రెవెన్యూ అధికారుల విచారణలో స్పష్టం అయ్యింది. ఫిబ్రవరి 2021 నుండి 2026 జనవరి ఐదు వరకు అధికారుల లెక్క ప్రకారం రాజపేట మండలంలోని 12 మంది డాక్యుమెంట్ రైటర్ల నుండి 344 మంది రైతులు రిజిస్ట్రేషన్లు చేసినట్లు గుర్తించారు. ఇందులో ప్రభుత్వానికి చాలాన్ రూపంలో 72, 31, 827 లక్షలకు గాను 4, 31, 098 లక్షలు చెల్లించి మిగతా 68, 11, 729 లక్షలు కాజేసినట్లు అధికారులు గుర్తించారు. మండలంలోని గ్రామానికి చెందిన గొపగాని శ్రీనాథ్ 15 డాక్యుమెంట్లకు గాను రిజిస్ట్రేషన్ చాలా 4,98 లక్షలు చెల్లించాల్సి ఉండగా 25,256 రూపాయలు చెల్లించారు. బేగంపేట గ్రామానికి చెందిన జేల్ల పాండు దంపతులు 179 డాక్యుమెంట్లకు గాను 32,69,668 లక్షల చాలనుకుగాను 1, 46 లక్షలు చెల్లించారు. అదే గ్రామానికి చెందిన జేల్ల పావని 99 రిజిస్ట్రేషన్ బ్యాట్మెంటల్ గాను 33, 69, 668 లక్షలకు గాను 84, ఎనిమిది వందల తొంబై తొమ్మిది వేలు చెల్లించినట్లు అధికారులు నిర్ధారించారు. బి అశోక్ ఒక డాక్యుమెంట్ కు గాను 4.64 లక్షలు చెల్లించాల్సి ఉండగా 83000 చెల్లించారు. దాసరి శ్రీకాంత్ మూడు డాక్యుమెంట్లగాను 1,25,000 చెల్లించాల్సి ఉండగా 1833 రూపాయలు చెల్లించారు. హరికృష్ణ నాలుగు డాక్యుమెంట్లకు గాను 39వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా 14,348 చెల్లించారు. నారా భాను 21 డాక్యుమెంట్లకు గాను 1,45 లక్షలు చెల్లించాల్సి ఉండగా 16,655 మాత్రమే చెల్లించారు. పసునూరి బసవరాజు 20 డాక్యుమెంట్లకు గాను రెండు 2, 65 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం 14, 558 మాత్రమే చెల్లించారు. సుంచు పవన్ కుమార్ ఒక డాక్యుమెంట్ కు 34, 201 రూపాయలు చెల్లించాల్సి ఉండగా 12,, 173 వేలు మాత్రమే చెల్లించారు. రేవాన్స్ రెండు రిజిస్ట్రేషన్ డాకుమెంట్లను 73, 312 వేల చాలా చెల్లించాల్సి ఉండగా కేవలం 732 రూపాయలు మాత్రమే చెల్లించారు. ఈ 12 మంది కలిసి మొత్తం 68, 11, 727 లక్షల స్వాహా చేసినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. భూభారతి లో అవినీతి పాల్పడ్డ ఏడుగురుపై రాజపేట ఇంచార్జి తహసిల్దార్ ప్రదీప్ స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు. ఏడుగురుపై కేసు నమోదు కాగా మిగిలిన 5 పై విచారణ జరుగుతుంది. సంబంధిత రైతులకు కూడా నోటీసులు అందించే యువచనలు రెవిన్యూ అధికారులు సిద్ధం అవుతున్నారు..

## ఘనంగా ముగ్గుల పోటీలు.

ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.

విజేతలకు నగదు బహుమతులను అందజేసిన సర్పంచ్ సంతోష....





**భువనగిరి జనవరి 13 (అఖండభూమి న్యూస్):** మకర సంక్రాంతి పర్వదినము పురస్కరించుకొని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు సర్పంచ్ సంతోష చేతుల మీదుగా మొదటి బహుమతి 2500, రెండవ బహుమతిగా 1500 రూపాయలు, మూడవ బహుమతిగా వెయ్యి రూపాయల నగదును విజేతలకు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను ప్రత్యేకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామ ప్రజలకు, మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఆమె భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు ప్రకటించారు.

## 277 కోట్ల రూపాయలను గ్రామపంచాయతీలకు విడుదల చేసిన ఆర్థిక శాఖ.




**హైదరాబాద్ జనవరి 13 (అఖండభూమి న్యూస్):** మకర పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు తీపి కబురును అందించింది. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శు భాకాంక్షలు తెలుపుతూ, 2007 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసేందుకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ఆర్థిక శాఖ అధికారులు పంచాయతీలకు 277 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తీగ లాగితే కదులుతున్న ఎన్నో డొంకలు.



**ఆలేరు జనవరి 13 (అఖండభూమి న్యూస్):** ఇటీవల ధరణి లోని లోపాలను ఆసరా చేసుకుని ప్రభుత్వానికి చెందిన 48 కోట్ల రూపాయలు దారి మళ్ళినట్లు నిర్ధారించుకున్న రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయం కోరడంతో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ జరుగుతుండగా అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయంలో జెసిఎల్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ఓ గ్రామ సర్పంచ్ సైతం ఇందులో భాగస్వామిగా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న బసవరాజు సతీమణి ఐఐటీలో టాపర్ గా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించి, ప్రభుత్వానికి కావలసిన నగదును స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.

## ప్రజలలో ఐక్యమత్యాలు నిలిపేందుకు క్రీడలు దోహదపడతాయి.

క్యామ ఆషాభావం.







**సంస్థాన్ నారాయణపురం జనవరి 13 (అఖండభూమి న్యూస్):** ప్రజలలో ఐక్యమత్యం నిలిపేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచా,ర్జి కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్ 3 కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలో గెలుపొందిన క్రీడాకారులుకు, బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలతో జరిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుంట్ల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ను కలిసి, సన్మానించిన మహేష్.



**రాజపేట జనవరి 13 (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ను మంగళవారం నాడు ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ హైదరాబాదులోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. గవర్నర్ విష్ణుదేవ్ తో దిగిన ఫోటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బూడిద గిరి, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో భారీగా అక్రమాలు వెలుగులోకి.




**ఆలేరు జనవరి 13 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలలో 70 కోట్ల వరకు అక్రమాలకు గుర్తింపు. భూభారతి (భూ రికార్డుల) వ్యవస్థలో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నట్లు అధికారుల విచారణలో వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలలోనే సుమారు 70 కోట్ల వరకు అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగా యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలలోని మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలు, ఆన్లైన్ సేవా కేంద్రాలకు చెందిన 16 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. వీరు బ్యాంకు ఖాతాలో ఒక్కొక్కటిగా 30 నుండి 40 లక్షల వరకు అధికారులు గుర్తించి, వారికి చెందిన బ్యాంకు ఖాతాలను సీజ్ చేశారు. యాదాద్రి జిల్లాలో మాత్రమే ఇప్పటివరకు ఒక వెయ్యి 1,372 డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించగా, వాటిలో నాలుగు కోట్ల పైగా అక్రమాలు జరిగినట్లు అధికారులు అంచన వేస్తున్నారు. భూభారతి అక్రమాలపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, విజిలెన్స్, స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ రింగులను రంగంలోకి దింపి, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీచేసింది. జిల్లాస్థాయిలలో సిఐలు, ఎస్సైలతో ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విచారణను ముమ్మరం చేశారు. మరికొన్ని జిల్లాలలోనూ అక్రమాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## శ్రీకృష్ణ పరమాత్ముని, గోదా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

మహిళ హరిదాస్ భాగ్యలక్ష్మి.



**రాజపేట జనవరి 13 (అఖండభూమి న్యూస్):** ప్రజలందరూ శ్రీకృష్ణ పరమాత్ముని గోదాదేవి అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని రాజపేట మహిళా హరిదాస్ రేపాక భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఆమె అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ శ్రీ గోదాదేవి రంగనాయకుల మేలుకొలుపు సంపూర్ణమైందని చెప్పారు. రైతులు, ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆమె స్వామి వారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు ముందస్తు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మేలుకొలుపు కార్యక్రమానికి సహకరించి, ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఓకే సారీ పెద్ద మొత్తంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు.



**రాజపేట జనవరి 13 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామం నుండి అక్రమంగా భారీగా ఇసుక తరలిస్తున్న 14 ట్రాక్టర్లను రాజాపేట పోలీసులు పట్టుకున్నారు. తాసిల్దార్ ప్రదీప్ ఆదేశాల మేరకు పార్రై నరసింహులు డాక్టర్లను గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఏఎస్ఐ ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసు బృందం 12 ఇసుకలోడు ఉన్న ట్రాక్టర్లు, రెండు ఖాళీగా ఉన్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా యాదగిరిగుట్ట మండలంకు ఇసుక అనుమతి తీసుకుని రాజపేట మండల రెవెన్యూలో ఇసుకను తోడడం, కొందరు డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం, కొన్ని ట్రాక్టర్లకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం, ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ నెంబర్ లేకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల విలువైన ఇసుకను అక్రమంగా తరలించడం కింద కేసు నమోదు చేసి, ఒక్కో ట్రాక్టర్ కు లక్ష రూపాయల చొప్పున జరిమానా విధించి, కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకుందాం

శెట్టి లక్ష్మణమూర్తి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** మకర సంక్రాంతిని పురస్కరించుకొని నాతవరం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వర అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా భోగి సంక్రాంతి కనుమ పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని అందులో భాగంగా మన గ్రామంలో తీర్థ మహెూత్సవాల సందర్భంగా జరుగు సంబరాల్లో అమ్మవారి ఊరేగింపు శనివారం ఉదయం జరుగుతున్నందున భక్తులు యాన్మంది సారె ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి సారిని తీసుకువచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విందును స్వీకరించి రాత్రికి జరుగు తీర్థ మహెూత్సవంలో పాల్గొని అనంతరం గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు సహకారంతో ఏర్పాటు చేసిన ప్రోగ్రామ్ను తిలకించి జయప్రదం చేయవలసిందిగా కోరి ప్రార్థిస్తూ ఉన్నామని వారు తెలిపారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## క్రికెట్ పోటీలో పోలీసు జట్టు గెలుపు



**వెల్దుర్తి జనవరి 13 (అఖండ భూమి న్యూస్)** : వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న బొమ్మన శివ శంకర్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్లో మంగళవారం బొమ్మన రమాకాంత్ రెడ్డి, పోలీసు జట్టుల మధ్య జరిగిన పోటీలో పోలీసు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఆరంభించిన బొమ్మన రమాకాంత్ రెడ్డి జట్టు 8 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ దిగిన పోలీస్ జట్టు నిర్నిత లక్ష్యాన్ని మూడుబాళ్లు ఉండగానే 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. పోలీసు జట్టులో రామకృష్ణ మంచి బ్యాటింగ్ తో జట్టు ను విజయం దిశగా తీసుకెళ్లాడు. పోలీసు జట్టు కు కెప్టెన్ గా వెల్దుర్తి సీఐ యుగంధర్ జట్టు సభ్యులుగా వెల్దుర్తి ఎస్ఐ నరేష్ క్రిష్ణగిరి ఎస్సై కృష్ణమూర్తిలు కూడా ఉన్నారు. మంచి ఆటతీరుతో యువకులందరిని ఉత్సాహపరిచారు. అనంతరం బొమ్మన రమాకాంత్ రెడ్డి జట్టు, పోలీసు జట్టు కలిసి విజేత ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువకులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని గెలుపోటములను సమానంగా తీసుకోవాలని. ఎలాంటి అల్లర్లకు అవకాశం ఇవ్వకండని ఈ సందర్భంగా వారు సూచించారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్



నిందితుడిని కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు..

రిమాండ్ కు ఆదేశించిన న్యాయస్థానం..

**వెల్దుర్తి జనవరి 13 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి పట్టణం నందు పట్టపగలు హత్యకు గురైన షేక్ ఉజ్మ కేసు నందు గత ఏడాది అక్టోబరు 22న పట్టణంలోని 14వ వార్డులోని ఇంట్లో జరిగిన వివాహిత షేక్ ఉజ్మ ఉరఫ్ మాబున్నిసా (35) హత్య కేసులో నిందితుడు షేక్ షిలారుద్దీన్ ఉరఫ్ సుంకం మున్నాను సోమవారం మండల పరిధిలోని హైవే 44పై గల. మాదాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సీఐ యుగంధర్, ఎస్ఐఐ సదేశ్ మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మున్నా. దశాబ్దకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతూ మున్నా.. షేక్ ఉజ్మ కుటుంబానికి ప్రతినెల ఇంటి ఖర్చుల పేరిట రూ.30వేలు అందించేవాడు హత్యకు ఆరు నెలల ముందు నుంచి తనని దూరం ఉంచడం గుర్తించిన మున్నా కారణం ఆమె కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామానికి చెందిన జనార్ధన్తో చనువుగా తిరుగుతున్నట్లు తెలుగుసుకున్నాడు. జనార్ధన్తో కలిసి తిరగడం సైతం చూసి మందలించాడు. దీంతో జనార్ధన్తో ఉజ్మా తనపై దాడి చేయించడాన్ని జీర్ణించుకోలేక ద్వేషం పెంచుకున్నాడు. సంఘటన రోజు పిల్లలు స్కూలుకు వెళ్లిన విషయం తెలుసుకుని 11గంటల సమయంలో ఉజ్మా ఇంటికెళ్లిన మున్నా ఉజ్మాతో జనార్ధన్ గురించి ప్రస్తావించాడు. ఎవరితోనైనా తిరుగుతా నీకెందుకు అన్న సమాధానంతో రావడంతో కోపోద్రిక్తుడయ్యాడు. ఉజ్మాను వంట గది ప్రక్కనే ఉన్న స్టోరూమ్కు లాక్కెల్లాడు. అక్కడ ఉన్న ఎరుకల కొడవలితో విచక్షణ రహితంగా తలపై, మెడపై సరికి చంపాడు. అనంతరం ప్రశాంతంగా ఇంటి తలుపు వేసి పరారయ్యాడు. దీంతో మృతురాలి తల్లి నూర్ ర్జహాన్ పిర్యాదు మేరకు మున్నాపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

**తిండి గడవక వచ్చి దొరికిపోయాడు.**

షేక్ ఉజ్మ ను హత్య చేసిన అనంతరం రైళ్లలో ప్రయాణాలు చేస్తూ పలు ప్రాంతాలు తిరిగాడు. చివరకు గుంటూరు ప్రాంతంలో గొంద కూలీగా చేసుకుంటూండగా ప్రమాదంలో కాలికి గాయాలయ్యాయి. తీవ్ర గాయం కావడం, పని చేసుకోలేక డోన్కు వచ్చాడు. అక్కడి నుంచి మదారపురం చేరుకుని తన వద్దకు చేరుకుని డబ్బు తెప్పించుకునే ప్రయత్నంలో ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు మున్నాను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం మంగళవారం డోన్ కోర్టులో ప్రవేశపెట్టారు. జడ్జి ఆదేశానుసారం రిమాండ్కు తరలించారు. ఎస్పీ సరేశ్, కానిస్టేబుల్ ఆనంద్. ఇతర స్టేషన్ టీంను ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినట్లు సీఐ తెలిపారు.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..





ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..**

**ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %ద%9 ప్రోటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## గిరిజన గ్రామాల్లో లింక్ రోడ్ల ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నందిపల్లి వెంకటరమణ





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 13 (అఖండ భూమి న్యూస్):** పల్లె పండగ 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర శాసనసభాపతి నర్సీపట్నం శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మంగళవారం నాతోరీరు మండలంలో గల సరుగుడు సుందరకోట గ్రామపంచాయతీలో లింక్ రోడ్లను ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ స్థానిక నాయకులతో కలిసి రోడ్లను శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరుగుడు పంచాయతీ దద్దు గుల మెయిన్ రోడ్డు నుండి చీడిపాలెం గ్రామం వరకు 50 లక్షలు రూపాయలతో తారు రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని సుందరకోట గ్రామపంచాయతీ నుండి మెయిన్ రోడ్డు నుండి జంప వారి పాకలు మీదుగా తరాడ గ్రామం వరకు ఒక కోటి 30 లక్షల రూపాయలతో తారు రోడ్డు వేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాతవరం మండలంలో గల అన్ని గిరిజన గ్రామాలలో గల లింకు రోడ్లను వేయడం జరిగిందని దీనివలన తూర్పుగోదావరి జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా సరిహద్దుల్లో గల గ్రామాల గిరిజనులకు ఎంతో సులభతరంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సరుగుడు సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పట్టం రాజబాబు సరుగుడు ఉప సర్పంచ్ బండి శివరామకృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎనుముల సతీష్ మద్దెల గంగరాజు నూకరత్నం పిసా సంఘం ప్రతినిధులు రెండు గ్రామపంచాయల తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు